పదవి లేకున్నా ప్రజాశ్రేయస్సే ముఖ్యం

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి

నిజాంపేట్, జూన్ 29: దవాఖాన ఖర్చుల నిమిత్తం మంజూరైన ఎల్ఓసీని లబ్ధిదారులకు బుధవారం ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అందజేశారు. నిజాంపేట్ మండల పరిధిలోని భల్కాంచెల్క తండాకు చెందిన పాండ్యాకు రూ.2,10,000 మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికలో ఓడిపోయినా ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తానన్నారు. ఇప్పటివరకు 400 సీఎంఆర్‌కు దరఖాస్తులు చేశానని, ఎల్ఓసీలు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఖేడ్ జడ్పీటీసీ లక్ష్మీబాయి, రవీందర్‌నాయక్, బాచేపల్లి ఎంపీటీసీ కిషన్‌నాయక్, సిర్గాపూర్ మండల కోఆప్షన్ సభ్యుడు బషీర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నర్సింహులు, పటణ అధ్యక్షుడు నగేశ్ సేట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, గోపాల్, నాందేవ్ పాల్గొన్నారు.

లబ్ధిదారుకు ఎల్ఓసీ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

జహీరాబాద్‌లో సాయిచంద్‌కు నివాళి

జహీరాబాద్‌లో సాయిచంద్‌కు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు

కోహీర్, జూన్ 29: తెలంగాణ ఉద్యమ గాయకుడు, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేద సాయిచంద్ చిత్రపటం వద్ద బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సాయిచంద్ ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిచంద్ మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన లేని లోటు స్పష్టంగా కనిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉన్నన్ని రోజులు సాయిచంద్ పేరు కూడా ఉంటుందన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్ గుప్తా, బండిమోహన్, యాకూబ్, ప్రభుయాదవ్, తులసీదాస్‌గుప్తా, శివప్ప, శ్రీకాంత్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మార్గిలో..

న్యాల్‌కల్, జూన్ 29: మండలంలోని మల్గి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ గాయకుడు, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేద సాయిచంద్‌కు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మారుతీ యాదవ్, శ్రీపతి, సిద్ధారెడ్డి, మాణిక్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సిద్ధు, మల్లేశ్ పాల్గొన్నారు.



న్యాల్‌కల్: మల్గిలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కబ్జా కోరల నుంచి రోడ్లను కాపాడాలి

పటాన్‌చెరు, జూన్ 29: పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సీతారామయ్య వెంచర్లో అక్రమంగా రోడ్డును కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి అమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. శనివారం సీతారామపురం కాలనీవాసులు కబ్జాలతో ప్రధానదారులు మూసేస్తున్నారని గుర్తించి నిరసన చేపట్టారు. కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన కబ్జా ప్రాంతానికి చేరుకొని కాలనీవాసులతో కలసి పరిశీలించారు. కార్పొరేటర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేశ్‌కుమార్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన అక్కడికి వచ్చారు. కాలనీవాసులు రోడ్లను కూడా కబ్జా చేసి ఆక్రమించి ప్లాట్లుగా మారుస్తున్నారని ఆరోపించారు. స్పందించిన కార్పొరేటర్ సీతారామయ్య కాలనీ అక్రమంగా వెలసిన వెంచర్ అని తెలిపారు. వెంచర్‌కు రెండు దార్లు ఉన్నాయని తెలిపారు. పాత పటాన్‌చెరు నుంచి ఒక దారి, ఎట్టయ్య ఇంటివద్ద నుంచి మరో దారి ఉందని స్పష్టం చేశారు. ఒక దారిని కబ్జా చేసి ప్లాట్లుగా మారుస్తున్నారని ఉప కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ దారిని మూసేస్తే ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. అక్రమంగా రోడ్లను కబ్జా చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉప కమిషనర్‌కు ఫిర్యాదు ఇస్తున్న కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

డైనేజీలో పడి పంచాయతీ కార్మికుడు మృతి

అందోల్, జూన్ 29: ప్రమాదవశాత్తు మురికి కాల్వలో పడి పంచాయతీ కార్మికుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చింతకుంటలో శనివారం జరిగింది. పంచాయతీ కార్యదర్శి శ్రీవిద్య తెలిపిన వివరాలు.. చిట్కుల్ గ్రామానికి చెందిన జగ్గంపేట ప్రకాశం(45) పారిశుధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే శనివారం సైతం పనులకు వచ్చాడు. మురికి కాల్వ శుభ్రం చేస్తూ అందులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. చిన్నపాటి కాల్వలో పడిన వ్యక్తి ఎలా మృతి చెందుతాడని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ. 10వేల ఆర్థికసాయం అందజేసినట్లు ఎంపీడీవో రాజేశ్, సూపరింటెండెంట్ అశోక్ తెలిపారు.

దారి తప్పి జనావాసాల్లోకి జింకలు

ఝరాసంగం, జూన్ 29: దారి తప్పి జనావాసాల్లోకి జింకలు వచ్చిన ఘటన ఝరాసంగం మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 8 గంటలకు అటవీ ప్రాంతం నుంచి మూడు జింకలు దారి తప్పి గ్రామంలోకి రావడంతో వీధి కుక్కలు వెంటపడ్డాయి. రెండు జింకాలు తప్పించుకోగా ఒక జింకకు గాయాలయ్యాయి. గమనించిన గ్రామస్తులు కుక్కలను తరిమి జింకను రక్షించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. డిప్యూటీ రేంజ్ అధికారి రాజు వారి సిబ్బందితో వచ్చారు. గ్రామస్తులు జింకను వారికి అప్పగించడంతో వారు దానిని చికిత్స నిమిత్తం ఝరాసంగం పశువైద్యశాలకు తీసుకెళ్లారు. కుక్కల దాడి నుంచి జింకను రక్షించిన గ్రామస్తులను అటవీ శాఖ అధికారులు అభినందించారు.

జింకను అప్పగిస్తున్న బర్దీపూర్ గ్రామస్తులు

దివ్యాంగులకు పెంచిన పెన్షన్ చెల్లించాలి

అందోల్, జూన్ 29: ఆసరా పెన్షన్లను పెంచుతామని చెప్పి ఎన్నికల్లో హామీనిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 7నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఎన్‌పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి అడివయ్య, సహాయ కార్యదర్శి సాయమ్మ ఆరోపించారు. శనివారం జోగిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దివ్యాంగులకు రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పెన్షన్ అమలు చేయాలన్నారు. పెంచిన పెన్షన్లను వెంటనే అమలు చేయడంతోపాటు తమ సంక్షేమానికి తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ డిమాండ్ల సాధనకోసం జూలై 3న కలెక్టరేట్ ఎదుట ధర్నాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బస్వరాజ్‌పాటిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, కమిటీ సభ్యులు ఇస్మాయిల్, సుభాశ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు

ఖాజీపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలి

జిన్నారం, జూన్ 29: ఖాజీపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని న్యాయవాది, పర్యావరణవేత్త దండే రమాకాంత్ అధ్వర్యంలో గ్రామ జేఏసీ నాయకులు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డు సౌకర్యం బాగా లేకపోవడంతో నాలుగు సంవత్సరాల క్రితం బస్సు బంద యిందని, ప్రస్తుతం రోడ్డు మెరుగయ్యాయని తెలిపారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు మంత్రి స్పందించారని, సంబంధిత అధికారులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. మంత్రి సూచన మేరకు రాష్ట్ర రవాణా శాఖ ఆర్ఎం ఖురుషా ఖాన్‌ను కలిసి సికింద్రాబాద్ నుంచి నిజాంపేట మీదుగా ఖాజీపల్లి వరకు, అమీర్‌పేట నుంచి మియాపూర్ మీదుగా ఖాజీపల్లి వరకు బస్సులు నడపాలని కోరినట్లు చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో సయ్యద్‌రయీస్, కుమార్‌యాదవ్, అరికల మహేశ్, హుస్సేన్, అరికల సురేశ్, నాగరాజు, ఆకుల కిరణ్, బాలు, కొండ వెంకట్, భరత్ పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఖాజీపల్లి జేపీసీ నాయకులు

ఆర్ఎస్ఐ సేవలు మరువలేనివి

పదవీ విరమణ పొందిన ఆర్ఎస్ఐ హన్మంతరెడ్డిని సత్కరిస్తున్న ఎస్పీ రూపేశ్

సంగారెడ్డి, జూన్ 29: విధుల నిర్వహణలో వివిధ జిల్లాల్లో, పలు స్టేషన్లలో బాధ్యతగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవడం గొప్ప విషయమని ఆర్ఎస్ సేవలను ఎస్పీ చెన్నూరి రూపేశ్ కొనియాడారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 1982లో ఏఆర్ కానిస్టేబుల్‌గా నియామకమై ఉమ్మడి జిల్లాలో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు పేరు తెచ్చిన హన్మంతరెడ్డి పదవీ విరమణ కార్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా హన్మంతరెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కూంబింగ్, వివిధ రకాల ఆపరేషన్స్ నిర్వహించడన్నారు. తనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందారని, ఆయన సేవలకు సేవా పతకం, క్యాష్ రివార్డ్స్ అందుకున్నారన్నారు. సర్వీసులో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచెలుగా ప్రమోషన్ పొందుతూ ఆర్మ్డ్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది సేవలందించారన్నారు. పదవీ విరమణ అనంతరం ఆర్ఎస్ఐ శేషజీవితం కుటుంబసభ్యులతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నామని భగవంతున్ని వేడుకున్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్స్ అశోక్, వెంకటేశం, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్ఐ రాజశేఖర్‌రెడ్డి, రామారావ్, హన్మిరెడ్డి పాల్గొన్నారు.

మేళ్ల చెరువు వరద కాల్వకు మోక్షం

రామచంద్రాపురం, జూన్ 29: తెల్లాపూర్‌లోని మేళ్ల చెరువు వరద కాల్వకు మోక్షం కలిగింది. కొన్ని నెలలుగా వరద కాల్వ పూర్తిగా మట్టితో, చెట్ల పొదలతో మూసుకుపోయింది. ఈ విషయాన్ని పలుమార్లు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించలేదు. తెల్లాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు వడ్డే నర్సింహులు మూసుకుపోయిన వరద కాల్వను వెలుగులోకి తీసుకువచ్చారు. 'మేళ్ల చెరువు వరద కాల్వను బాగు చేయండి' అనే శీర్షికతో ఇటీవల నమస్తే తెలంగాణ కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణ ఇరిగేషన్ ఏఈ సంతోషితో చర్చించి ఆయనే సొంతంగా ఈటాచి తెప్పించి ఇరిగేషన్ అధికారుల సమక్షంలో వరద కాల్వను శుభ్రం చేయించారు. మేళ్ల చెరువులోకి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా వరద కాల్వను బాగు చేస్తారని టీనా అధ్యక్షుడు రమణ, బీఆర్ఎస్ నేత వడ్డే నర్సింహులు తెలిపారు.

మేళ్ల చెరువు కాల్వను శుభ్రం చేయిస్తున్న ఇరిగేషన్ ఏఈ సంతోషి, రమణ

బీజేపీవి ప్రజా వ్యతిరేక విధానాలు

హత్నూర, జూన్ 29: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. శనివారం హత్నూర మండలం కాసాల శివారులోని బీఎన్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆపార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఎన్నికల సమయంలో 400 సీట్లు గెలుస్తామని గొప్పలు చెప్పి సగంసీట్లకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఈడీ, ఐటీ దాడులతో లిక్కర్‌స్కాంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను అరెస్ట్‌చేయడం సిగ్గుచేటని, వెంటనే విడుదలచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కోర్‌కమిటీ సభ్యులు బుర్ర రాములుగౌడ్, సల్మాన్‌రాజు మాట్లాడుతూ బీజేపీని గద్దెదించేవరకు పోరాటం చేస్తామన్నారు. ఇండియా కూటమిలో ఉన్న నాయకులపై కేంద్రం అక్రమ కేసులు పెట్టడం సరైంది కాదన్నారు. భవిష్యత్తులో ఆప్‌ను తెలంగాణలో బలోపేతం చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి రాజేశ్వర్ మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆప్ పోటీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కమిటీలు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ వాజిద్, హేమ, యమునగౌడ్, లక్ష్మణ్‌నాయక్, నిజాముద్దీన్, సుగంధర్, మునీర్, కాలేక్ పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న ఆప్ నాయకులు

ఈఎస్ఐ దవాఖాన నిర్మించాలి

కోహీర్, జూన్ 29: జహీరాబాద్ ప్రాంతంలోని పలు పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికుల కోసం 50 పడకల ఈఎస్ఐ దవాఖానను నిర్మించాలని జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ కోరారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని మహీంద్ర అండ్ మహీంద్ర, మహీంద్ర ట్రాక్టర్ ప్లాంట్ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. జహీరాబాద్ ప్రాంతంలో మూడు వేలకుపైగా ఈఎస్ఐ కార్డుదారులు ఉన్నారన్నారు. రూ.23 లక్షల నుంచి రూ.25లక్షల వరకు ఈఎస్ఐ బోర్డుకు వెళ్తున్నాయని తెలిపారు. కానీ, ఇక్కడి కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేవని పేర్కొన్నారు. కార్మికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని 50పడకల ఈఎస్ఐ దవాఖానను నిర్మించాలని కోరారు. మహీంద్ర అండ్ మహీంద్ర ఈఐటీయూ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ ఈఎస్ఐ దవాఖాన నిర్మించేవరకు పోరాడుతామన్నారు. గణేశ్, నరేశ్, బాల్‌రాజ్, వంశీకృష్ణ, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న టీసీఎస్ ఉద్యోగులు

రాయికోడ్, జూన్ 29: హైదరాబాద్ టీసీఎస్ ఐటీ కంపెనీ ఉద్యోగులు పాఠశాలలో చదువుతున్న 80 మంది చిన్నారులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. శనివారం మండల పరిధిలోని సింగితం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాఠశాలకు ఇటీవల బదిలీపై వచ్చిన అంగ్ల ఉపాధ్యాయుడు గోపాల్ మిత్రులు సురేశ్, జాన్‌పాల్, సతీశ్ వంతు సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు గోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పాఠశాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నదన్నారు. గ్రామీణ పాంతాల్లోని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల్లో చేరాలన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. దాతలకు ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు.

జిల్లా అధికారుల సంఘం కమిటీ ఎన్నిక

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న జిల్లా అధికారుల సంఘం సభ్యులు

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 29: జిల్లా అధికారుల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా టి.ప్రసాద్ (డీసీవో)ను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీశ్‌ను ఎన్నుకున్నారు. కోశాధికారిగా అఖిలేష్ రెడ్డి, ఉపాధ్యాక్షులుగా వనజ, జగదీశ్వర్, సహాయ కార్యదర్శులుగా శ్రీధర్‌రావు, మురళి, కార్యనిర్వాహక కార్యదర్శిగా సాయిబాబా, సలహాదారులుగా జానకిరెడ్డి, జ్యోతి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం కలెక్టర్ వల్లూరు క్రాంతిని మర్యాదపూర్వకంగా కలిశారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 29: తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల భర్తీ కోసం దరఖాస్తులను కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఆంగ్లంలో 3, పొలిటికల్ సైన్స్‌లో 1, కామర్స్, కంప్యూటర్ సైన్స్‌లో 5 చొప్పున, బీబీఏలో 2, స్టాటిస్టిక్స్‌లో 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు జూలై 3వ తేదీన తారా కళాశాలలో జరిగే డెమో, ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో 55 శాతం ఉండాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50శాతం మార్కులు ఉండాలన్నారు. నెట్, సెట్, స్లెట్, పీహెచ్‌డీ అర్హతలు, అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. జూలై 3న ఉదయం 9.30 గంటలకు కళాశాలకు ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, పీజీ మార్కుల మెమోలతోపాటు బోధన అనుభవం, ఉన్నత విద్యార్హతలు గల సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూ, డెమోకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 94410 69020 నంబరుపై సంప్రదించాలని సూచించారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

రామచంద్రాపురం, జూన్ 29: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి కోరారు. శనివారం తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో టీనా ఆధ్వర్యంలో కాంటినెంటల్ దవాఖాన వారి సహకారంతో వంద మంది మున్సిపల్ సిబ్బందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందికి కాంటినెంటల్ దవాఖాన వారు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు, టీనా అధ్యక్షుడు రమణ, నాయకులు ఉమేశ్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు స్పందన

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 29: తారా ప్రభుత్వ కళాశాల టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో స్కిల్ సహకారంతో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ తెలిపారు. బీఎస్సీ, బీకాం, ఎంఎస్సీ, ఎంబీ ఏ పూర్తయిన వారితో పాటు డిగ్రీ అభ్యర్థులు 130 మంది జాబ్‌మేళాలో పాల్గొన్నారని వెల్లడించారు. ఫార్మా తదితర రంగాల్లో అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్‌కేసీ కన్వీనర్ ఏవీ శర్మ, మెంటర్ వెంకటరమణ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.9.79లక్షలు

హుస్నాబాద్, జూన్ 29: హుస్నాబాద్‌లోని రేణుకాఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు శనివారం స్థానిక వైశ్యభవన్‌లో జరిగింది. హుండీ ద్వారా రూ.9,79,279 నగదు ఆ దాయంతో పాటు రెండు విదేశీ నోట్లు, మిశ్రమ బంగారం, మిశ్రమ వెండి వచ్చిన ట్లు ఆలయ ఈవో కిషన్‌రావు తెలిపారు. గతేడాది హుండీ ద్వారా రూ.8,05,385 ఆదాయం వచ్చిందని, ఈ ఏడాది గతంలో కంటే రూ.1,73,894 అదనపు ఆదాయం సమకూరిందన్నారు. కార్యక్రమంలో గో మాత సేవా పరిషత్, ఆర్యవైశ్య మహిళా విభాగం సభ్యులు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్, చంద్రమౌళి, పున్న సమ్మయ్య, దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకుడు రంగారావు, ఆలయ అర్చకుడు పరమేశ్వరశర్మ ఉన్నారు.

నేడు మండల సమావేశం

జిన్నారం, జూన్ 29: జిన్నారం మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం ఉదయం 11.30 గంటలకు మండల పరిషత్ అధ్యక్షుడు రవీందర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అరుణ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హాజరవుతారని, అన్ని శాఖల అధికారులు, సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఎల్‌వోసీ అందజేత

నారాయణఖేడ్, జూన్ 29: నాగల్‌గిద్ద మండలం కరస్‌గుత్తి గ్రామానికి చెందిన సుభాష్‌కు మంజూరైన రూ.2.50 లక్షల ఎల్ఓసీని శనివారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సుభాష్ కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతుండగా ఆయనకు వైద్యసేవల నిమిత్తం ప్రభుత్వ పరంగా ఎల్‌వోసీని అందజేసినట్లు తెలిపారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

రామచంద్రాపురం, జూన్ 29: ఆర్సీపురం డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని కార్పొరేటర్ పుష్పానగేశ్ కోరారు. శనివారం జోనల్ కార్యాలయంలో ఆయనను ప్రత్యేకంగా కలిసి డివిజన్ సమస్యలు వివరించి వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లో ఉన్న పలు సమస్యలను ఆయనకు వివరించారు. దీనికి స్పందించిన జోనల్ కమిషనర్ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రయాణికుల సమస్యలను పరిష్కరిస్తాం

నారాయణఖేడ్, జూన్ 29: డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా ప్రజల సలహాలు, సూచనలపై ప్రత్యేకంగా దృష్టి సారించి అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశయ్య తెలిపారు. శనివారం నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో పలువురు ఫోన్ ద్వారా ఆర్టీసీ సేవలకు సంబంధించి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. నారాయణఖేడ్ నుంచి పలు రూట్లలో బస్సులు నడపాలని ప్రజలు ఫోన్ ద్వారా కోరారు. విద్యార్థుల కోసం బస్సులను కొనసాగించాలని కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నర్సింహులు, పీఆర్వో పాండు, సిబ్బంది సాయిలు ఉన్నారు.

'రోడ్డుపై డ్రైనేజీ నిర్మాణం'పై స్పందన

సంగారెడ్డి, జూన్ 29: ప్రభుత్వం నిర్మించిన రోడ్డుపై డ్రైనేజీ పైపులైన్ నిర్మించిన అన్న పూర్ణ కౌంటీ వెంచర్ నిర్వాకంపై అధికారులు స్పందించారు. శనివారం సదాశివపేట మండలం నాగ్సన్‌పల్లికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డుపై వెంచర్ చేపట్టిన అక్రమ నిర్మాణంపై విచారణ చేశారు. శనివారం 'రోడ్డుపై డ్రైనేజీ నిర్మాణం' అనే శీర్షికతో నమస్తే తెలంగాణ దినపత్రికలో వచ్చిన కథనంపై పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజినీర్ స్పందించారు. అన్నపూర్ణ కౌంటీ వెంచర్ చేపట్టిన పనులను పరిశీలించి సోమవారం యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి వివరణ కోరతామన్నారు. అక్రమ నిర్మాణం జరిగిందని రుజువైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ నిర్మాణాల్లో అక్రమణలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఈఈ హెచ్చరించారు.

అందరి సహకారంతో అభివృద్ధికి కృషి

నారాయణఖేడ్, జూన్ 29: ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో తన ఐదేళ్ల పదవీ కాలంలో జిల్లా అభివృద్ధికి కృషి చేసినట్లు జడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆమె నారాయణఖేడ్ పట్టణంలోని ఎంబీఆర్ కాలనీలో మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడారు. జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్‌తోపాటు పలువురు నాయకులు జడ్పీ చైర్‌పర్సన్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సిర్గాపూర్ జడ్పీటీసీ రాఘవరెడ్డి, కురుమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మల్‌గొండ పాల్గొన్నారు.

మొక్క నాటి నీరు పోస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీ, జడ్పీటీసీ లక్ష్మీబ